

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


# వజ్రోత్సవాల్లో ప్రజల భాగస్వామ్యం అపూర్వం

## జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్





విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కలెక్టర్ (ఫైల్)



ఫ్రీడమ్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న కలెక్టర్ (ఫైల్)

**నాగర్‌కర్నూల్, ఆగస్టు 21 ప్రభాతవార్త :** స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో నాగర్‌కర్నూల్ జిల్లా యువత, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, సమస్త ప్రజల భాగస్వామ్యం అపూర్వమని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని 76వ సంవత్సరం అడుగిడుతున్న వేళ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నెల 8 నుండి 22వ తేదీ వరకు రోజుకో కార్యక్రమం చొప్పున వజ్రోత్సవాలు నిర్వహించుకునేందుకు మార్గనిర్దేశకాలు విడుదల చేసింది. దాదాపు 200ల సంవత్సరాలు ఆంగ్లేయుల పాలనలో మగ్గిన భారతదేశానికి స్వేచ్ఛావాయువు పీల్చడానికి స్వాతంత్ర్య పోరాటం చేసిన మహనీయులను స్మరించుకోవడం, జిల్లాలోని ప్రతి వ్యక్తికి ఈ వజ్రోత్సవాల్లో భాగస్వాములను చేసేందుకు జిల్లాలో రెండు వారాలపాటు ఒకగొప్ప పండగ వాతావరణం కలిగిందన్నారు. ఈనెల 8న రాష్ట్ర ముఖ్యమంత్రి హైద్రాబాద్‌లోని హెచ్ఐసిసిలో చేసిన ప్రారంభోత్సవం ఎల్బీ స్టేడియంలో జరిగే ముగింపు సమారోహంతో ముగుస్తుందన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు భారత స్వాతంత్ర ఉద్యమంపై అవగాహన కల్పించేందుకు ఆగస్టు 9వ తేదీ నుండి ఇప్పటివరకు జిల్లాలోని 9 థియేటర్లలో గాంది సినిమాను విద్యార్థులకు ఉచితంగా చూపించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 32 వేల మంది విద్యార్థులు గాంధి సినిమాను చూసినట్లు తెలిపారు. 8వ తేదీన జిల్లా నుండి జడ్పీటిసిలు, ఎంపిపిలు, రైతు సమన్వయ సమితి సభ్యులు జిల్లానుండి బస్సులో హైద్రాబాద్‌కు తరలివెళ్లడం జరిగిందన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ సమైక్యతను చాటిచెప్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా జాతీయ పతాకాలను పంపించగా ఆగస్టు 13 నుండి 15 వరకు ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసేందుకు జిల్లాలోని 2 లక్షల కుటుంబాలకు జాతీయ జెండాలను పంపిణీ చేసే కార్యక్రమం 9వ తేదీన చేపట్టి దిగ్విజయంగా పూర్తి చేసినట్లు తెలిపారు. అదేరోజు జిల్లాలోని స్వాతంత్ర సమరయోధుడు అంబటి చంద్రశేఖర్ సతీమణి అయిన అంబటి నీలావతిని స్వాతంత్ర వేడుకల్లో భాగంగా సన్మానం చేసినట్లు తెలిపారు. 10వ తేదీన ఫ్రీడమ్ పార్కులలో మొక్కలు నాటే కార్యక్రమం విజయవంతంగా పూర్తయిందన్నారు. 75 నంబర్ వచ్చే విధంగా జిల్లాలోని జిల్లా పార్కులలో, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటగా అందులో ప్రజాప్రతినిధులు ఎక్కడికక్కడ హాజరై విజయవంతం చేశారన్నారు. 11వ తేదీన కలెక్టరేట్ నుండి కేసరి సముద్రం ట్యాంక్ బండ్, మైసమ్మ గుడి వరకు జరిగిన ఫ్రీడమ్ రన్ కేసరి సముద్రం మువ్వన్నెల జెండాల ప్రతిబింబంతో మురిసిపోయింది. 12వ తేదీన రాఖీ పండగ సందర్భంగా జిల్లాలోని అన్ని కేబుల్ ఛానళ్లలో గాంధి సినిమా, స్వాతంత్ర ఉద్యమ ఘట్టాలు, దేశభక్తి సినిమాలు, పాటలు టెలిక్యాస్ట్ చేయించి జిల్లాలోని ప్రజలందరికి చూపించి వారిలో దేశభక్తిని పెంపొందించే విధంగా చేయడం జరిగిందన్నారు.

ఆగస్టు 13న జిల్లా ప్రజలు ఆశ్చర్యచకితులయ్యే విధంగా దారి పొడవునా జాతీయ జెండాలతో జడ్పీ మైదానం నుండి ట్యాంక్ బండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. అదేరోజు నుండి ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండాలు ఎగురవేయడం అన్ని మున్సిపాలిటీల్లో, మండలాల్లో, గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించడం అనేది చారిత్రాత్మకం. 14వ తేదీన అన్ని మున్సిపాల్టీల్లో జానపద కళా ప్రదర్శన, మండల కేంద్రాల్లో సైతం విద్యార్థులు జానపద, దేశభక్తి పాటలు, నృత్యాలు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని 4 మున్సిపాలిటీల్లో 660 మంది విద్యార్థులు, కళాకారుల ద్వారా 83 ప్రదర్శనలు ఇవ్వగా దాదాపు చాలామంది జిల్లా వ్యాప్తంగా తిలకించారు. అదేరోజు రాత్రి కలెక్టరేట్ భవనంపై దాదాపు 45 నిమిషాల పాటు బాణాసంచా కార్యక్రమం చేపట్టి మరుసటిరోజు స్వాతంత్ర్య వేడుకలకు శంఖారావం పూరించింది. 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నాము. స్వాతంత్రపు స్పూర్తిని రగిలిస్తూ 16వ తేదీన ఉదయం 11.30 గం.లకు జిల్లాలోని ప్రతి మున్సిపాలిటీ, ప్రతి మండలం, ప్రతివార్డు, ప్రతి కార్యాలయంలో ఏకకాలంలో సామూహిక జాతీయ గీతాలాపన నిర్వహించి జిల్లాలోని ప్రజలందరు జాతీయ సమైక్యతను చాటారు. 17వ తేదీన స్వాతంత్ర సమరయోధుల స్పూర్తిగా నాలుగు మున్సిపాలిటీలలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయగా ఒకేరోజు 300ల యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు తెలిపారు. జిల్లాలో ప్రమాదవశాత్తు ఆపదలో ఉన్న వారికి అందుబాటులో ఉండే విధంగా రక్తనిధిని పరిపుష్టి చేసుకోవడం జరిగిందన్నారు. వజ్రోత్సవాల్లో భాగంగా ఆగస్టు 11 నుండి నిర్వహించిన ఫ్రీడమ్ కప్ క్రీడా పోటీలు 18వ తేదీన జిల్లా స్థాయిలో జడ్పీ క్రీడా మైదానంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. కబడ్డి, వాలీబాల్, ఖోఖో, లాంగ్‌జంప్, టగ్ ఆఫ్ వార్ వంటి పోటీలను జిల్లా స్థాయిలో నిర్వహించి 19వ తేదీన సాయంత్రం విజేతలకు ట్రోఫీలను అందజేయడం జరిగింది. 19వ తేదీన పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించి ప్రజా ప్రతినిధులు, అధికారులు జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లోని ప్రభుత్వ ఆసుపత్రులలో 362 మంది రోగులకు, 5 వృద్ధాశ్రమాల్లోని 111 మంది వయోవృద్ధులకు, 3 అనాధాశ్రమాల్లోని 44మంది అనాథ పిల్లలకు, జైళ్లలోని 22 మంది ఖైదీలకు పండ్ల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. 20వ తేదీన ముగ్గుల పోటీ నిర్వహించగా జిల్లాలోని 57 మహిళా బృందాలు దేశ సమైక్యతను ప్రతిబింబించే విధంగా ముగ్గులు వేయడం జరిగింది. అందులో ఉత్తమ ముగ్గులను గుర్తించి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. 21వ తేదీన జిల్లా వ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి జిల్లా వ్యాప్తంగా మొక్కలు నాటడం జరిగింది. నేడు హైద్రాబాద్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎల్బీ స్టేడియంలో నిర్వహించే ముగింపు వేడుకల్లో పాల్గొనడానికి జిల్లానుండి జడ్పీటిసిలు, ఎంపిపిలు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, మున్సిపల్ ఛైర్మన్లు, జిల్లా అధికారులు 5 బస్సుల్లో ఉదయమే తరలి వెళ్లడానికి బస్సులు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ వజ్రోత్సవ వేడుకల్లో స్వచ్చందంగా పాల్గొని దేశ సమైక్యతను, దేశభక్తిని చాటిన ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీస్ యంత్రాంగం, విద్యార్థులు, ఉపాధ్యాయులు వేడుకలను ఎప్పటికప్పుడు మీడియా మాధ్యమం ద్వారా ప్రజల ముందు ఉంచిన మీడియా ప్రతినిధులు, జిల్లా ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్.

# పార్కులు సేదతీరేందుకు చక్కని వేదికలు

## ఫ్రీడం పార్కు ప్రారంభోత్సవంలో మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్



ఫ్రీడం పార్కును పరిశీలిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్




అధికారులతో మాట్లాడుతున్న మంత్రి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 21 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో గతంలో ఎన్నడు లేనివిధంగా పార్కులు ఏర్పాటు చేసి పట్టణ ప్రజలు సేదతీరేందుకు చక్కని వేదికలను ఏర్పాటు చేశామని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. సమైక్య రాష్ట్రంలో ఒక్కటి సరైన పార్కులేక ప్రజల ఇబ్బందులు చెప్పనలవి కాని విధంగా ఉండేదని ఆయన అన్నారు. మహబూబ్‌నగర్ వెంకటేశ్వర కాలనీలో రూ. 25 లక్షల వ్యయంతో నిర్మించిన ఫ్రీడం పార్కును ప్రారంభించి మొక్కలు నాటారు. పార్కులో కలియదిరిగి పరిశీలించారు. మంచి మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో అన్ని ప్రాంతాల్లో కూడా విస్తృతంగా పార్కులు ఏర్పాటు చేయడం వల్ల పట్టణ ప్రజలు ఉదయం, సాయంత్రం నడక, యోగ, సేదతీరేందుకు చక్కని అవకాశం లభించిందని తెలిపారు. పార్కులను సద్వినియోగం చేసుకోవడమే కాకుండా వాటి ఆలనా పాలనా చూడడంలోనూ స్థానికులు ముందుండాలని మంత్రి సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహులు, మార్కెట్ కమిటి ఛైర్మన్ రెహమాన్, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్, జిల్లా అటవి శాఖ అధికారి సత్యనారాయణ, కౌన్సిలర్ రోజా తిరుమల వెంకటేష్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు శివరాజ్ తదితరులు హాజరయ్యారు.

# జిల్లాకు కేటాయించిన టార్గెట్‌ను పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ డి. హరిచందన



మొక్కలు నాటుతున్న కలెక్టర్

**నారాయణపేట, ఆగస్టు 21 ప్రభాతవార్త :** నేటితో వజ్రోత్సవాలు పూర్తి అవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం 15 రోజులు వజ్రోత్సవాలను జరుపుకోవాలని 8వ తేదీ నుండి 21వ తేదీ వరకు వజ్రోత్సవాలను జరుపుకోవడం జరిగిందన్నారు. వజ్రోత్సవాలలో చివరిరోజు అయిన ఆదివారం ఉదయం జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ డి. హరిచందన దామరగిద్ద రోడ్, సుభాష్‌రోడ్డులో సామూహిక హరితహారంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాకు కేటాయించిన మొక్కల నాటే టార్గెట్‌ను పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి ఇంటికి మొక్కలను అందించాలని అందించిన మొక్కలు బ్రతికే విధంగా చూడాల్సిన బాధ్యత ఇంటి యజమానిదే అన్నారు. గతకొన్ని విడతలుగా జిల్లాలో హరితహారం ద్వారా నాటిన మొక్కలతో జిల్లాలో పచ్చదనంతో సత్ఫలితాలు ఇస్తుందన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ రామచందర్ నాయక్, డీఎస్పీ సత్యనారాయణ, డిఆర్‌డిఓ గోపాల్‌నాయక్, వీణ వాణి, మున్సిపల్ కమిషనర్ సునిత, దానయ్య, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గందె అనసూయ చంద్రకాంత్, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# హరితహారంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి



మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే

**గద్వాల, ఆగస్టు 21 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని నది అగ్రహారం రోడ్డులో స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా హరితహారంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి హాజరయ్యారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని నది అగ్రహారం రోడ్డులో హరితహారంలో భాగంగా ఎమ్మెల్యే, ఛైర్మన్ మొక్కలను నాటడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రిలో సీఎం కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 15రోజుల పాటు రోజుకో కార్యక్రమం నిర్వహించి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. స్వతంత్ర పోరాటంలో ఎంతో మంది స్వాతంత్ర సమరయోధులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా బ్రిటిష్ వారితో పోరాటం చేసి మన భారత దేశానికి స్వతంత్రం సాధించడం జరిగిందని వారిని స్మరించుకుంటూ 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ నాయకత్వంలో ప్రతిష్టాత్మకంగా ప్రతిరోజు ఒక కార్యక్రమం నిర్ణయించి అధికారులు, ప్రజలందరు భాగస్వామిని చేస్తూ ప్రతి ఒక్కరికి దేశంపట్ల బాధ్యత, భక్తి కలిగే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, వైస్ ఛైర్మన్ బాబర్, కౌన్సిలర్లు మురళి, నాగిరెడ్డి, దౌలు, కృష్ణ, మహేష్, తెరాస పార్టీ నాయకులు నాగులుయాదవ్, రిజ్వాన్, ఆంజనేయులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల్ని గాలికొదిలిన మంత్రి, ఎమ్మెల్యే

## - ఏఐసిసి కార్యదర్శి ఎస్ సంపత్‌కుమార్ ఆరోపణ..



ధర్నాలో ప్రసంగిస్తున్న సంపత్‌కుమార్

**భూత్పూర్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రి శ్రీనివాస్‌గౌడ్, దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రజాసమస్యల్ని పక్కన పెట్టి సొంత ప్రయోజనాల కోసం పాటుపడుతున్నారని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసిసి) కార్యదర్శి ఎస్ సంపత్‌కుమార్ ఆరోపించారు. భూత్పూర్ పట్టణానికి సమీపంలోని దివిటిపల్లి జాతీయ రహదారి-44 వద్ద రైల్వే బ్రిడ్జి నిర్మాణం వెంటనే చేపట్టాలని కోరుతూ జిల్లా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం చేపట్టిన దీక్షా కార్యాక్రమానికి సంపత్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ధర్నానుద్దేశించి మాట్లాడుతూ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రజాసమస్యల్ని పట్టించుకోవడంలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రతిపక్షపార్టీగా ప్రజాసమస్యలు ఎక్కడున్న అధికారులు, అధికార పార్టీ నేతల్ని నిలదీస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి సంయుక్త కార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి వినోద్‌కుమార్‌తో పాటు మహబూబ్‌నగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్షణ్‌యాదవ్, నాయకులు సిరాజుద్దీన్ ఖాద్రి, ఫసియోద్దిన్, అన్వర్‌పాష, గోవర్దన్‌గౌడ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ఘనంగా తీజ్ ఉత్సవాలు..

## - ఆడిపాడిన మంత్రి సత్యవతి రాథోడ్



మొలకల బుట్టలతో మంత్రి సత్యవతి రాథోడ్



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సత్యవతి రాథోడ్

**కల్వకుర్తి, ఆగస్టు 21, ప్రభాతవార్త:** గిరిజనుల సాంస్కృతి పండుగ తీజ్ పండుగ అని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణ సమీపంలోని జేపీనగర్ తండాలో ఆదివారం నిర్వహించిన తీజ్ ఉత్సవాల్లో ఎంపీ రాములు, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, గువ్వల అమల, జెడ్పీవైస్ ఛైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌లతో కలిసి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ గోధుమ మొలకల బుట్టలను నెత్తిన పెట్టుకొని నృత్యం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రకృతిని ఆరాధిస్తూ చేసుకునే గొప్ప పండుగ తీజ్ అని అన్నారు. సీఎం కేసీఆర్ గిరిజన పండుగను అధికారికంగా నిర్వహిస్తున్నామన్నారు. శాంతియుత మార్గంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందాలి, ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వు ఉండాలన్నదే సీఎం కేసీఆర్ ప్రధాన లక్ష్యమన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని భావి తరాలకు అందించాలనే లక్ష్యంతో వజ్రోత్సవ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వ ఘనంగా నిర్వహించిందని మంత్రి తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్ల లాంటివని మంత్రి గుర్తు చేశారు. బంజారా సాంప్రదాయమైన తీజ్ పండుగ 9 రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించి సంప్రదాయబద్ధంగా నిమజ్జన కార్యక్రమాన్ని గావించారు. అనంతరం ఏర్పాటు చేసిన విందులో మంత్రి పాల్గొని సహపంక్తి భోజనం చేశారు. అంతకు ముందు మంత్రి సత్యవతి రాథోడ్‌ను గిరిజనులు, ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఢిల్లీ అధికార ప్రతినిధి మందా జగన్నాథ్, టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్‌ఛైర్మన్ ఎడ్మ సత్యం, టీఆర్ఎస్ పార్టీ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్, జెడ్పీటీసీ భరత్‌ప్రసాద్, కౌన్సిలర్ హుమ్లీహన్మనాయక్, నాయకులు నిరంజన్‌నాయక్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# జిల్లాలో కోటి మొక్కలు నాటడమే లక్ష్యం

## - జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా



మొక్కలు నాటుతున్న జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 21 ప్రభాతవార్త:** స్వతంత్ర్య భారత వజ్రోత్సవాలలో భాగంగా ప్రత్యేక హరితహారం కార్యక్రమం కింద పెద్దఎత్తున మొక్కలు నాటినట్లు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సూచించారు. ఆదివారం పెద్దగూడెం అటవీ ప్రాంతంలో తిరుమలయ్య గుట్ట రహదారి ప్రక్కన ఏర్పాటు చేసిన హరితహారం కార్యక్రమంలో జడ్పీ ఛైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి తో కలిసి, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 8వ విడత హరితహారం కార్యక్రమం కింద పల్లె ప్రకృతి వనాలు వనాలు, నర్సరీలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున మొక్కలు నాటడం జరిగిందని ఆమె తెలిపారు. జిల్లాలో కోటి మొక్కలు నాటేందుకు లక్ష్యం నిర్ధారించుకుని కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆమె సూచించారు. స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా ఆదివారం జిల్లాలోని 14 మండలాల్లో, 255 గ్రామ పంచాయితీ లలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినట్లు ఆమె వివరించారు. వనపర్తి జిల్లాలో అటవీ సంపద తక్కువగా ఉన్నందున అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యంతో విరివిగా ప్రభుత్వ ఖాళీ స్థలాలలో, ప్రభుత్వ కార్యాలయాలలో, పంట పొలాలలో, రోడ్డు కు ఇరువైపులా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె అన్నారు. ప్రభుత్వం మొక్కలు నాటే హరితహారం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, మొక్కలు నాటి ఎప్పటికప్పుడు వాటిని సంరక్షించే చర్యలు చేపట్టాలని అధికారులకు ఆమె ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె వజ్రోత్సవ వేడుకలను విజయవంతం చేసిన అధికారులకు ప్రజాప్రతినిధులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మెన్ గట్టుయాదవ్, డిఎఫ్ఓ కామకృష్ణ, డిఆర్‌డిఓ నరసింహులు, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, జిల్లా అధికారులు, వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, పెద్దగూడెం సర్పంచ్ కొండన్న, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# మొక్కలను పెంచడం బాధ్యతగా భావించాలి

## - ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

**అమరచింత్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** మొక్కలను పెంచి వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించాలని మక్తల్ ఎమ్మెల్యే శాసన సభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలల్లో భాగంగా ఆదివారం అమరచింత పట్టణ రోడ్డు మార్గం లో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమంలో ఎమ్మెల్యే చాట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వతంత్ర్య సర్ణోత్సవాలు తమ నియోజకవర్గంతో పాటు తెలంగాణ మొత్తంలో విజయవంతంగా కొనసాగాయని అన్నారు. స్వతంత్ర్య భారత ఉద్యమాన్ని స్వతంత్ర్య సమరయోధులను మరో మారు సీఎం కేసీఆర్ విద్యార్థులు, గ్రామీణ ప్రజల మనసులో సొచ్చుకుపోయే విధంగా ఈ ఉత్సవాలు జరపాలని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో అమరచింత, ఆత్మకూర్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, రవి కుమార్ యాదవ్, కమీషనర్ రమేష్, వైస్ ఛైర్మెన్ విజయ భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు రాజ్ కుమార్, సింధు విజయ్, విండో అధ్యక్షులు లక్ష్మికాంత్ రెడ్డి, సర్పంచ్ అంజి, కోఆప్షన్ సభ్యులు రియజ్ అలీ, రషీ, నాయకులు మాసన్న, కరె శ్రీను, జాంగిర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# కొల్లాపూర్‌ను అభివృద్ధి చేసింది కాంగ్రెస్..

## - గోప్లాపూర్‌లో పలు పార్టీల కార్యకర్తలను కాంగ్రెస్‌లో చేర్చుకున్న రంగినేని



కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్యకర్తలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న నియోజకవర్గ నాయకులు రంగినేని అభిలాషరావు

**పాన్‌గల్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** కొల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కనబడుతుందని కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు రంగినేని అభిలాష రావు అన్నారు. ఆదివారం మండలంలోని గోప్లాపూర్ గ్రామంలో పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఆయన ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలపడుతుంటే ఓర్చుకోలేని తెరాస, బీజేపీ లు లోపాయికారికంగా ఒప్పందం కుదుర్చుకుని కాంగ్రెస్ ను బలహీన పరిచేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్ని కుట్రలు చేసిన ప్రజలు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ ను ఆదరించేందుకు చూస్తున్నారని అభిప్రాయపడ్డారు. అంతకుముందు పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ తెలంగాన రాష్ట్రం ఏర్పడితే ఉద్యోగ అవకాశాలు వస్తాయని తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నామని రాష్ట్రం ఏర్పాటు అనంతరం మాయమాటలు చెప్పిన కేసీఆర్ ను నమ్మి 8 సంవత్సరాలుగా మోసపోతూ వస్తున్నామని ఇకమీదట కేసీఆర్ మాయమాటలు నమ్మకూడదు అనే ఉద్దేశంతో తెలంగాణ లోని నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియాగాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే సంకల్పంతో పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు లాలయ్య నాయుడు, తాలూకా యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వహీద్, పాన్‌గల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు స్వామి, మండల ఉపాధ్యక్షుడు రంజిత్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, ఎస్టీ సెల్ నాయకులు శంకర్ నాయక్, ఠాగూర్ నాయక్, గోప్లాపూర్ గ్రామ అధ్యఓఉడు రాజు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు పెంచాలి - కలెక్టర్ క్రాంతి



మొక్కలు నాటుతున్న కలెక్టర్

**గద్వాల, ఆగస్టు 21 ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణ సకాలంలో వర్షాలు కురవడానికి చెట్లు ఎంతగానో దోహదం చేస్తాయని ప్రతి ఒక్కరు మొక్కలు పెంచడం అలవాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బ. ా ం త స్వాతంత్రం వజ్రోత్సవాల సందర్భంగా హరిత హారం కార్యక్రమం కింద ఆదివారం గద్వాల మండలం పూడూరు గ్రామంలో 627 సర్వే నంబర్ ఎనిమిది ఎకరాల స్థలంలో బృహత్ పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొక్కలు ఏపుగా పెరగడానికి ఎర్రమట్టిని వేసి మొక్కలు పెంచాలని నిర్వాహకులను ఆదేశించారు. బృహత్ పల్లె ప్రకృతి వనంలో వేయి మొక్కలు నాటడానికి ప్రణాళికా బద్దంగా ముందుకు పోవాలని అన్నారు. కార్యక్రమంలో డిపిఓ శ్యాంసుందర్, డిఆర్‌డిఓ నాగేంద్రం, ఎంపిడిఓ రవిందర్, ప్రసాద్‌గౌడ్, ఎపిఓ శివజ్యోతి, పంచాయతీ సెక్రెటరీ శారద, మంజుల పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించండి

### - జడ్పీసీఈఓ వెంకట్ రెడ్డి

**ఖిల్లాఘనపుర్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గ్రామాల్లో ఆదివారం జడ్పీసీఈఓ వెంకట్ రెడ్డి విస్తృతంగా పర్యటించి మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని ఆకాక్షించారు. వివిధ గ్రామాలను సందర్శించి 75వ భారత వజ్రోత్సవాల సందర్భంగా గ్రామాలలో ప్రత్యేక హరితహారం లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. జల్లాఘనపురం కర్ణెతాండా, ఆముదంబండ తాండా, దొంతికుంట తాండా గ్రామాల్లో అటవీశాఖ పెద్ద పల్లె ప్రకృతి వనంలో ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటి ఆవరణలో ప్రతి ఒక్కరు 6 మొక్కలు నాటాలని సూచించారు. పర్యావరణాన్ని పరిరక్షించడానికి హరితహారంలో మొక్కలు నాటి సంరక్షించాలని అన్నారు. ఇప్పటికే పల్లె ప్రకృతి వనాలతో గ్రామాల్లో కొత్తశోభ సంతరించుకుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అటవీ శాఖ ప్రాంతాల్లో ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు విరివిగా నాటాలని అన్నారు. వృక్షో రక్షితి రక్షిత: అనే సామెతను గుర్తు చేశారు. నాటిన ప్రతి మొక్కను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని అన్నారు. వజ్రోత్సవాల్లో భాగంగా ప్రతి గ్రామంలో 250 మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణా నాయక్,జడ్పీటీసీ సామ్యా నాయక్, సర్పంచులు వెంకటరమణ, శాంతా కృష్ణ నాయక్, మనీ, పీనా నాయక్, ఎంపీఓ రాజు, ఏపీఓ సత్యనారాయణ, టీఏ, పంచాయితీ కార్యదర్శి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న జడ్పీసీఈఓ వెంకట్‌రెడ్డి

## కలెక్టరేట్ ముందు ధర్నాను జయప్రదం చేద్దాం

### - వాల్మీకి బోయ సంఘాల జేఏసీ నాయకుల పిలుపు

**పాన్‌గల్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో పునరుద్దరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 22న వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వాల్మీకి బోయ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని చేద్దామని ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రఘుపతి నాయుడు, ఉమ్మల రాములు లు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని గ్రామాలలో ధర్నా కార్యక్రమానికి సంబందించిన గోడపత్రిక లను వారు స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. మండల స్థాయిలో చేపట్టిన ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు వనపర్తి జిల్లాలోని వాల్మీకి బోయలు కలిసి కట్టుగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ధర్నా కార్యక్రమానికి వాల్మీకి బోయలను చూసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వణుకు పుట్టాలన్నారు. జిల్లా నాయకులు పోలికల బాలస్వామి, వెంకటయ్య నాయుడు, వాల్మీకి నాయుడు, శేషయ్య నాయుడు, నరసింహుడు నాయుడు, ఉపేందర్ నాయుడు, అంజి, వాల్మీకి నాయుడు, డీలర్ రాములు, జానకి తదితరులు పాల్గొన్నారు.



బసిరెడ్డిపల్లి గ్రామంలో గోడపత్రిక ఆవిష్కరణ చేస్తున్న వాల్మీకి నాయకులు

## మొక్కలు నాటే బాధ్యత అందరిది

### -సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్

**జడ్చర్ల, ఆగస్టు 21 ప్రభాతవార్త :** స్వాతంత్ర ఫలాలు అనుభవిస్తున్న ప్రతి భారతీయుడికి మొక్కలు నాటి సంరక్షణ చేసే బాధ్యత ఉందని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ అన్నారు. ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా తెలం గాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పిలుపు మేరకు ఆదివారం జడ్చర్ల మండల పరిదిలోని నసరుల్లాబాద్ గ్రామ పంచాయతీలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. గ్రామ సర్పంచ్ రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు ఆగస్టు 8 నుంచి నేటివరకు గ్రామాలలో ఆజాదికా అమృత్ మహోత్సవం వేడుకలను ప్రతిరోజు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఉపసర్పంచ్ స్వాతి నరెందర్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, వార్డు సభ్యులు వెంకటేష్, రాఘవేందర్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కురుమూర్తి, నరేష్, శివ, బాలకృష్ణ, శ్రీశైలం పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ప్రణీల్ చందర్

## భజరంగ్‌దళ్ రుద్రసముద్రం గ్రామ కమిటి ఎన్నిక

**మక్తల్, ఆగస్టు 21 ప్రభాతవార్త :** స్థానిక శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో భజరంగ్‌దళ్ రుద్రసముద్రం గ్రామ కమిటిని ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో భజరంగ్‌దళ్ ప్రముఖ్ సంయోజక్ వెంకటేశ్వర్‌రెడ్డి, సహ సంయోజక్ ప్రముఖ్ మురళీవెరావాన్, సురక్ష ప్రముఖ్ రమేష్, గోరక్ష ప్రముఖ్ భీంరెడ్డి, సత్సంగ్ ప్రముఖ్ మహేష్‌రెడ్డి, విద్యార్థి ప్రముఖ్ మహేష్‌సాగర్, ధర్మ జాగరణ ప్రముఖ్ నవీన్, హనుమాన్ చాలీసా ప్రముఖ్ శివకుమార్‌రెడ్డి, హనుమాన్ చాలీసా సహ ప్రముఖ్ శివసాగర్‌లను ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో వారికి భజరంగ్‌దళ్ కాషాయ కండువాలతో ఘనంగా భజరంగదళ్ కషాయ కండువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. పెద్దలు మార్గదర్శనం చేశారు. కార్యక్రమంలో విహెచ్‌పి జిల్లా సహ కార్యదర్శి భీంరెడ్డి, విహెచ్‌పి మక్తల్ ప్రకండ సత్యనారాయణగౌడ్, భజరంగ్‌దళ్ జిల్లా సహ ప్రముఖ్ వాకిటి రమేష్, భజరంగ్‌దళ్ ప్రఖండ ప్రముఖ్ పసుపుల భీమేష్, వ్యాయామ ప్రముఖ్ గుంతలి నరసింహ పాల్గొన్నారు.



గ్రామకమిటి మెంబర్లను సన్మానిస్తున్న దృశ్యం

## మాచర్ల విద్యుత్ సబ్ స్టేషన్ ముందు మాచర్ల గ్రామస్తుల ధర్నా

**గద్వాల క్రైమ్,ఆగస్టు 21 ప్రభాతవార్త :** గట్టు మండల పరిధిలోని మాచర్ల గ్రామంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ అధికారుల నిర్లక్ష్యం వల్ల శనివారం సాయంత్రం మాచర్ల గ్రామానికి చెందిన కుమ్మరి రమేష్ ట్రాన్స్‌ఫార్మర్‌లు మర మ్మతు చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడు. రమేష్ కుటుంబానికి న్యాయం జరగాలని మాచర్ల గ్రామస్తులు విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు.

## మన్యంకొండలో వైభవంగా ఉట్ల మహోత్సవం

**దేవరకద్ర రూరల్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం రాత్రి ఉట్ల మహోత్సవాన్ని నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. స్వామి వారు శేషవాహనంపై ఊరేగుతూ అలంకరణలో భక్తకోటికి దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధు సూధన్ కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ పురేందర్‌కుమార్, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మాయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి పాల్గొన్నారు.





శేషవాహనంపై తీసుకవస్తున్న పురోహితులు,భక్తులు, ఉట్లు కొడుతున్న భక్తులు

## మస్తీపూర్ క్రాస్ రోడ్డు నుండి జూరాల ప్రాజెక్టు వరకు..

# బీటీ రోడ్డు వేయడం పాలకులకు పట్టాదా..?

### మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు కె.ప్రశాంత్‌రెడ్డి

**అమరచింత, ఆగస్టు 21 ప్రభాతవార్త:** మస్తీపూర్ క్రాస్ రోడ్డు నుండి ప్రియదర్శిని జ్యూరాల ప్రాజెక్టు వరకు బీటీ రోడ్డు వేయడం పాలకులకు పట్టదా అని మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు కె.ప్రశాంత్ రెడ్డి మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ని ప్రశ్నించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జ్యూరాల ప్రాజెక్టు రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ జ్యూరాల ప్రాజెక్టు కు బీటీ రోడ్డు వేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర చేస్తుంటే అధికార పార్టీ భయపడి రోడ్డు పనులు ప్రారంభించారని పాదయాత్రలో అధికారులు రోడ్డు వేస్తున్నామని చెప్పారని ఇప్పటికి వరకు రోడ్డును ప్రారంభించపోవడం ఏంటని ఆయన అన్నారు. రోడ్డు బాగా లేనందున విద్యార్థులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అలాగే జ్యూరాల ప్రాజెక్టుకు వచ్చే యాత్రికులు చాలా ఇబ్బందుతు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు రోడ్డు వేయాలని ఆయన డిమాండ్ చేశారు. మక్తల్ నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో పాలకులు విఫలమైయ్యారని ఆయన విమర్శించారు. జ్యూరాల ప్రాజెక్టు కు నెల రోజులలో రోడ్డు వేయకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్దమవుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఆయూబ్‌ఖాన్, అమరచింత కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ఎం అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జుబేర్ అహ్మద్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు జీఎం విష్ణు యాదవ్, కాంగ్రెస్ శేఖర్ నాయకులు పి.విష్ణు, తాఫిక్, ప్రకాశం, మన్నాన్, శ్రీధర్, హన్మంతు, శ్యాం, ఉన్నారు.



మస్తీపూర్ క్రాస్ రోడ్డు నుండి జూరాల ప్రాజెక్టు రోడ్డును పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు కె.ప్రశాంత్ రెడ్డి

## మృతిచెందిన విద్యార్థిని కుటుంబానికి దాతల ఆర్థికసహాయం

**దేవరకద్ర రూరల్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** దేవరకద్రలో మృతిచెందిన ఓ విద్యార్థిని కుటుంబానికి ఆదివారం దాతలు రూ.40150ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. దేవరకద్రలో శనివారం రాత్రి అనారోగ్యం కారణంగా స్థానిక దళితవాడలో ఎద్దుల మహేశ్వరి(13) అనే బాలిక మృతి చెందింది. మృతురాలు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతుంది. మృతురాలి తల్లితండ్రులు గతంలోనే చనిపోయారు. అయితే తన తమ్ముడితో కలసి ఎద్దుల మహేశ్వరి తన బంధువుల ఇంట్లో ఉంటుంది. ఒక్కసారిగా అనారోగ్యానికి గురి కావడంతో మహేశ్వరిని బంధువులు చికిత్స నిమిత్తం మహబూబ్ నగర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మహేశ్వరి మృతిచెందింది. దీంతో ఆమె అంత్యక్రియలను దేవరకద్రలో నిర్వహించారు. దీంతో స్థానిక దళితవాడలో విషాదఛాయలు అలుముకొన్నాయి. జరిగిన సంఘటనను మృతురాలి స్నేహితులు, బంధువులు జీర్ణించుకోలేక పోతున్నారు. మహేశ్వరికి తల్లితండ్రులు లేకపోవడంతో దాతలు స్పందించి మృతురాలి కుటుంబానికి ఈ ఆర్థికసహాయాన్ని అందజేశారు. అంబేద్కర్ సంఘం అధ్వర్యంలో కూడ ఆర్థికసహాయాన్ని అందజేశారు. ఆర్థిక సహాయాన్ని అందజేసిన కార్యక్రమంలో మాజీ మార్కెట్‌చైర్మెన్ దొబ్బలి అంజనేయులు, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు రాజు, మాజీ యంపీటీసీ ఉస్కిల్ల వెంకట్రాములు, గ్రామ పంచాయతీ నరసింహ్మ,వార్డు సభ్యుడు చెన్నప్ప, అంబేద్కర్, సదానంద్, రామాంజనేయులు, బాలు, బిక్షపతి, మెకానిక్ అంజి, రాజు, ఎద్దుల అంజి, రామస్వామి, బాల్‌రాజ్, గడ్డమీది రాజు, శ్రీను, సత్తి, హనుమంతు, చ ంద్రశేఖర్, నాగరాజు, వేలేకరి ఎల్లప్ప, ఎద్దుల సత్తి, చెక్క వెంకటేశ్, బంగిరాజు, కుర్మన్న, సంతోష్, గోపి, రఘులతో పాటు అంబేద్కర్ సంఘం సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



దేవరకద్రలో మృతురాలి బందువుకు ఆర్థికసహాయాన్ని అందజేస్తున్న దృశ్యం

## జిల్లాలో స్వతంత్ర భారత వజ్రోత్సవాలు విజయవంతం

- వజ్రోత్సవాలలో పాల్గొని విజయవంతం చేసిన ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, యువత అందరికి కృతజ్ఞతలు
- ఇంఛార్జి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 21 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 8 నుండి 22 వరకు జిల్లాలోని నిర్వహించిన స్వతంత్ర భారత వజ్రోత్సవాలు విజయవంతమయ్యాయని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజు ప్రజాప్రతినిధులు, ప్రజలు, ఉద్యోగులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారని ఒక ప్రకటనలో తెలిపారు. 8వ తేదీన స్వతంత్ర భారత వజ్రోత్సవాల వేడుకల ప్రారంభ కార్యక్రమానికి జిల్లా నుండి జడ్పీటిసిలు, ఎంపిపిలు, మున్సిపల్ ఛైర్మన్లు, రైతుబంధు జిల్లా కో ఆర్డినేటర్లను హైదరాబాద్‌కు ప్రత్యేక వాహనాలలో పంపించడం జరిగిందని తెలిపారు. 9న జిల్లా కేంద్రంలోని ఏవిడి సినిమా థియేటర్‌లో గాంధి సినిమా ప్రారంభోత్సవాన్ని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ ప్రారంభించారని తెలిపారు. అదేరోజు మంత్రి చేతుల మీదుగా ఇంటింటికి తిరిగి జాతీయ జెండాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. 10న వనమహోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఒక్క.రోజులోనే 5 లక్షల మొక్కలు నాటినట్లు ఆయన వెల్లడించారు. 11వ తేదీన జిల్లా పరిషత్ మైదానం నుండి బీఈడీ కళాశాల మైదానం వరకు నిర్వహించిన ఫ్రీడం రన్ కార్యక్రమంలో 5 వేల మంది ఉద్యోగులు, విద్యార్థులు తదితరులు పాల్గొని విజయవంతం చేసినట్లు తెలిపారు. 12న జాతీయ సమైక్యత రక్షాబంధన్ కార్యక్రమంలో భాగంగా డిఆర్‌డిఓ, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ మైదానంలో జాతీయ సమైక్యత రక్షాబంధన్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించగా మహిళలందరూ పాల్గొన్నారు. అంతేకాక అన్ని గ్రామ పంచాయతీల, మున్సిపాలిటీలలో కూడా పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది. అలాగే అదేరోజు జాతీయ సమైక్యత, దేశభక్తి పెంపొందించే విధంగా స్థానిక కేబుల్ ఛానళ్లలో ప్రసారాలను చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. 13వ తేదీన 15 వేల మంది విద్యార్థులు, ఉద్యోగులు, ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్, స్కౌట్స్ గైడ్స్ తదితరులచే జిల్లా పరిషత్ మైదానం నుండి ట్యాంక్‌బండ్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించామని వెల్లడించారు. ఈనెల 14న మహబూబ్‌నగర్ జడ్చర్ల, దేవరకద్ర నియోజకవర్గాలలో సుమారు 200ల మంది కళాకారులతో జానపద కళారూపాలను ప్రదర్శించడం జరిగిందని, జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ హాజరయ్యారని వెల్లడించారు. 15వ తేదీన స్వతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగిందని, 16వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో 5 వేల మందితో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని చేపట్టడమే కాక జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలు, అన్ని మండల కేంద్రాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని వెల్లడించారు. అదేరోజు సాయంత్రం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో 65 మంది కవులతో కవి సమ్మేళనం నిర్వహించి వారందరిని ఘనంగా సత్కరించినట్లు ఆయన తెలిపారు. 17వ తేదీన జిల్లా వైద్యారోగ్యశాఖ, మిషన్ భగీరథ, రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో బాదం రామస్వామి ఆడిటోరియంలో ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహించి 100 మంది రక్తదాతలు రక్తదానం చేసినట్లు తెలిపారు. 18న స్వతంత్ర భారత వజ్రోత్సవాల ఫ్రీడం పోటీలను జిల్లా కేంద్రంలో నిర్వహించామని, ఈ పోటీలలో సుమారు 1500ల మంది క్రీడాకారులు పాల్గొన్నారు. 20వ తేదీన నిర్వహించిన రంగోళి పోటీని జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలు జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరిగిందని, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని రంగు రంగుల ముగ్గులతో దేశభక్తిని పెంపొందించే విధంగా ముగ్గులు వేశారని జిల్లా పరిషత్ మైదానంలో జిల్లాస్థాయి రంగోలి పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించడం జరిగింది. ఈనెల 21న హరితహారం కింద జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటడం జరిగిందని అంతేకాక జిల్లా కేంద్రంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి ఫ్రీడమ్ పార్కును ప్రారంభించారని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ వెల్లడించారు.

***గాంధి సినిమాను విద్యార్థులలో మంచి స్పూర్తిని నింపింది..***

విద్యార్థులలో దేశభక్తిని, స్వతంత్ర స్పూర్తిని పెంపొందింపజేసేందుకు ఉద్దేశించి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 9 నుండి 11 వరకు 16 నుండి 21 వరకు సినిమా థియేటర్లలో గాంధి సినిమాను ప్రదర్శించినట్లు ఇంఛార్జి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్రలోని 9 స్క్రీన్లలో ఈ 9 రోజుల సమయంలో సుమారు 39 వేల,756 మంది విద్యార్థులు గాంధి సినిమాను తిలకించినట్లు ఇంఛార్జి జిల్లా కలెక్టర్ వెల్లడించారు. మొదటి రోజు 3742 మంది, రెండవ రోజు 4744, మూడవ రోజు 4868, నాలుగవ రోజు 4649, ఐదవ రోజు 4733, ఆరవ రోజు 4751, 7వ రోజు 5305, 8వ రోజు 3889, 9వ రోజు 3705 మంది విద్యార్థులు సినిమాను చూసినట్లు ఆయన వెల్లడించారు. ఈ సినిమా ద్వారా ఎంతోమంది విద్యార్థులు స్పూర్తి పొందారని ఆయన వెల్లడించారు. మొదటిరోజు రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ మహబూబ్‌నగర్‌లో ఎవిడి సినిమా థియేటర్‌లో గాంధి సినిమా ప్రదర్శనను జ్యోతి వెలిగించి ప్రారంభించారని పేర్కొన్నారు.

## మామిళ్లపల్లి గ్రామాన్ని ఎక్కడికి తరలించొద్దు

**ఉప్పునుంతల, ఆగస్టు 21 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మామిళ్లపల్లి గ్రామాన్ని ఇతర మండలానికి తరలించొద్దని ఆదివారం మామిళ్లపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దామోదర్, లక్ష్మినరసింహ స్వామి ఆలయ ఛైర్మన్ రామస్వామిగౌడ్‌ల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. ఇటీవల ప్రభుత్వం కల్వకుర్తి నియోజకవర్గాన్ని రఘుపతిపేట మండలాన్ని ఎంపిక చేసి ఆ మండలానికి ఉన్న గ్రామాన్ని తరలించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసిందని మేము ఉప్పునుంతల మండలంలోనే కొనసాగుతామని తమ గ్రామాన్ని ఎక్కడికి తరలించకుండా చూడాలని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు, జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్‌ను కోరారు. తమ గ్రామం ఉప్పునుంతల మండలంలో ఉంటేనే బాగుంటుందని రఘుపతిపేటకు వెళ్లాలంటే దూరం ఎక్కువ అవుతుందని దీనికితోడు దుందుబి వాగు అడ్డు ఉందని తాము వెళ్లలేమని ఏకరువు పెడుతూ గ్రామంలో ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. కార్యక్రమంలో రమేష్ యాదవ్, అమృతరావు, శ్రీనుయాదవ్, నాగార్జునగౌడ్, సురేష్ యాదవ్, శంకర్, వెంకటేష్‌గౌడ్, గణేష్‌గౌడ్, బాల్‌రావు, భీముడుయాదవ్, శంకర్, మధుగౌడ్‌లతో పాటు గ్రామస్తులు ఉన్నారు.



గ్రామసభ నిర్వహించిన గ్రామస్తులు

## ఎమ్మెల్సీ బండా ప్రకాష్ కూతురు వివాహానికి హాజరైన మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్

**వనపర్తి టౌన్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** రాష్ట్ర మత్స్యకార సంఘం అధ్యక్షుడు ఎమ్మెల్సీ మాజీ రాష్ట్ర సభ సభ్యులు బండ ప్రకాష్ కూతురు వివాహనికి హైదరాబాద్ ఉప్పల్‌లోని పలని రిసార్ట్స్ లో జరిగినటువంటి వివాహానికి హాజరైన మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. పుట్ట బాలరాజు, వాకిటి నారాయణ, గూడూరు గోపాల్ పాల్గొన్నారు.

## మునుగోడు కదిలిన బీజేపీ శ్రేణులు



మునుగోడు కు తరలుతున్న బీజేపీ శ్రేణులు

**ఖిల్లాఘనపురర్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** మునుగోడులో జరిగే బహిరంగ సభకు ఆదివారం మండల పరిధిలోని బీజేపీ నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ అరాచక పాలన మునుగోడు నుండే అంతమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ నాయకులు అమిత్‌షా రాకను చూసి కేసీఆర్ కు వెన్నులో వణుకు మొదలైందని అన్నారు. మునుగోడు ఎన్నికల అనంతరం రాజకీయాల్లో పెను మార్పులు వస్తాయని ఆకాక్షించారు. రాబోయే రోజుల్లో తెలంగాణ లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు నవీన్ రెడ్డి, నాయకులు రాంరెడ్డి, బుచ్చి బాబు గౌడ్, శివశంకర్, ఆంజనేయులు, గోపినాయక్, రవీంద్ర చారి, సత్యం, భద్రయ్య, రాఘవేందర్ రెడ్డి, శివ కృష్ణ, విష్ణు, తదితరులు వెళ్లడం జరిగింది.

## వీఆర్‌ఏల వినూత్న నిరసన..



ఒంటి కాళ్లపై నిరసన తెలుపుతున్న వీఆర్‌ఏలు

**అమరచింత, ఆగస్టు 21 ప్రభాతవార్త:** వీఆర్‌ఏ లకు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం మండల తహసిల్దార్ కార్యాలయం ముందు 28వ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా వీఆర్‌ఏ లు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒంటి కాళిపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వీఆర్‌ఏ ల సంఘం మండల అధ్యక్షుడు మహిమూద్, మునిస్వామి మాట్లాడుతూ గత 28 రోజులుగా సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందిచకపోవడం బాధాకరమని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయమని అడగడం తప్పా అని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వీఆర్‌ఏ ల సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బి.రవికుమార్, నారాయణ, చంద్రకళ, అర్జున్, శాంతమ్మ, వెంకటన్న, గొవర్దన్, పాల్గొన్నారు.

## వివాహవేడుకల్లో కొండ ప్రశాంత్‌రెడ్డి



వివాహవేడుకలో ప్రశాంత్‌రెడ్డి

**దేవరకద్ర రూరల్, ఆగస్టు 21, ప్రభాతవార్త: :** దేవరకద్ర మండలంలో ఆదివారం జరిగిన పలు వివాహవేడుకలలో టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయన నూతన వధూవరులను శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పలు ఇళ్ళ వాస్తుపూజా కార్యక్రమాలు, ప్రారంభోత్సవాలలో కూడ ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేపిఆర్ యూత్ అధ్యక్షుడు రాజు, వాకిటి అంజనేయులు, వెంకటేశ్, దోకూర్ రాజు, నరేశ్, మహేశ్, కురుముర్తి, రాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకం అందరి బాధ్యత

### - మాస్ ప్లాంటేషన్ ప్రోగ్రాంలో డిఆర్‌డిఓ పిడి నర్సింగరావు



రాయిచేడ్‌లో మొక్కలు నాటుతున్న అధికారులు

**ఉప్పునుంతల, ఆగస్టు 21 ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కల పెంపకాన్ని బాధ్యతగా తీసుకోవాలని నాగర్‌కర్నూల్ జిల్లా డిఆర్‌డిఓ పిడి నర్సింగరావు పిలుపునిచ్చారు. 75వ భారత స్వతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా ఆదివారం మండలంలోని రాయిచేడ్ గ్రామంలో ప్లాంటేషన్ ప్రోగ్రాంకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసంరద్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అడవి శాతం పెంచేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో అందరు భాగస్వాములు కావాలన్నారు. రోడ్లకిరువైపులా వ్యవసాయ పొలం గట్లపై పెద్ద ఎత్తున మొక్కలు నాటి పెంచాలని కోరారు. కార్యక్రమంలో డిఆర్‌డిఓ పిడితో పాటు అచ్చంపేట డివిజనల్ పంచాయతీ అధికారి నారాయణరెడ్డి, ఎంపిడిఓ విజయభాస్కర్, మండల పంచాయతీ అధికారి నారాయణ, ఈజీఎస్ ఎపిఓ సుదర్శన్‌గౌడ్, ఐకెపి ఎపిఎం సైదులు, రాయిచేడ్ సర్పంచ్ బాల్ లింగయ్య, జడ్పీటిసి ప్రదీప్‌రెడ్డి, ఎంపిటిసి బూరం మల్లేష్ యాదవ్, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్లు సింగోటం, సుఖజీవన్, సత్యనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ లక్కిరాం, పంచాయతీ కార్యదర్శులు, ఐకెపి సిబ్బంది, మహిళా సంఘం సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన జడ్పిటిసి

**అడ్డాకుల, ఆగస్టు 21, ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు బలీదుపల్లి, పొన్నకల్ గ్రామాలలో అనారోగ్యంతో ఆదివారం మృతిచెందిన టీఆర్ఎస్ నాయకుల మృతదేహాలను అడ్డాకుల జడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబాలకు ఆర్థిక సాయం అందించారు. మండల కేంద్రానికి చెందిన ట్రాక్టర్ చాంద్‌గోరి, బలీదుపల్లి గ్రామానికి చెందిన కావలి చెన్నయ్య, పొన్నకల్ గ్రామానికి చెందిన కావలి కృష్ణయ్య కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు చంద్రమోహన్ రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


చాంద్‌గోరి మృతదేహానికి నివాళులర్పిస్తున్న జడ్పిటిసి

## ముస్లిం, మైనార్టీలకు షాదీ ముబారక్ అనే పథకం వర్తించదా..?

### - సంవత్సరం గడిచిన ఇంత వరకు చెక్కులు రాలే - ఎంఏ ఖాదర్ పాషా

**వనపర్తి టౌన్,ఆగస్టు 21 ప్రభాతవార్త:** ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం లో మాట్లాడిన ఖాదర్ పాషా తెలంగాణ రాష్ట్రం వచ్చి ఎనిమిది సంవత్సరాలు గడిచిన ఇంతవరకు ముస్లిం మైనార్టీలకు షాదీ ముబారక్ చెక్కులను మంత్రి ఇలాకాలో ముస్లింలకు ముబారక్ చెక్కులు ఇంత వరకు రాలేదని తెలంగాణ జన సమితి పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షుడు ఖాదర్ పాషా ప్రభుతాకవన్ని కోరారు. ఎదురొచ్చి కాలానికి నడిచొచ్చే కొడుకు లాగ, అనే మాదిరిగా ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం పెట్టారు కనీ వనపర్తి జిల్లాలో ఎందరో బలహీన ముస్లిం వర్గాలకు చెందిన షాదీముబారక్ పథకం ముస్లిం మైనార్టీలలకు సంవత్సరం గడిచిన ఇంత వరకు షాదీ ముబారక్ రాలేదని బాదితులు వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ముస్లిం మైనార్టీలకు షాదీ ముబారక్ చెక్కులను పంచాలని తెలంగాణ జన సమితి పార్టీ నుండి మేము ప్రభుత్వాన్ని, మంత్రిని కోరుతున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి షఫీ, రాజేష్ కుమార్ వెట్టి, టౌన్ అధ్యక్షుడు కె.రఘు నాయుడు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎంఏ ఖాదర్‌పాషా

## ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### - మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్

**వనపర్తి టౌన్,ఆగస్టు 21 ప్రభాతవార్త:** ప్రతి ఆదివారం ఉదయం 10గంటల 10 నిమిషాలు కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ పాల్గొన్నారు. రాష్ట్ర పురపాలక సంఘం శాఖ మాత్యులు కేటీఆర్ పిలుపుమేరకు స్థానిక మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు 30వ వార్డులో ప్రతి ఆదివారం 10 గంటల 10 నిమిషాలు పరిసరాల పరిశుభ్రత పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రజలను, మహిళలను, యువకులను చైతన్యపరిచారు. నిల్వ ఉన్న నీటిని పారబోసి బ్లీచింగ్ పిచికారి చేయించారు. పరిసరాలను ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్పీ రాజ్యలక్ష్మి, కాగితాల శ్రీనివాసులు, జంగిడి రాజు, ఈశ్వరమ్మ, చింతల సత్యం తదితరులు పాల్గొన్నారు.


నిల్వ ఉన్న నీటిని పారబోస్తున్న దృశ్యం

## వజ్రోత్సవ వేడుకల్లో జాతీయ సమైక్యతను చాటిన పీఏసీఎస్

**కల్వకుర్తి, ఆగస్టు 21, ప్రభాతవార్త:** భారత స్వాతంత్ర్యం 75 వసంతాలు పూర్తి చేస్తున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపులో భాగంగా ప్రతి రోజు వివిధ వినూత్న కార్యక్రమాల్లో వజ్రోత్సవ వేడుకలను నిర్వహించామని పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. వజ్రోత్సవాలను పురస్కరించుకొని ఫ్రీడంరన్, జెండా పండుగా, సామూహిక జాతీయ గీతాలపన, వన మహోత్సవం, ముగ్గుల పోటీలతో పాటు తదితర కార్యక్రమాలను నిర్వహించుకొని జాతీయ సమైక్యతను చాటమని తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ రాములునాయక్, శ్రీనివాస్‌రావు, వెంకటయ్య, కృష్ణగౌడ్, సలీమాబేగం, సీఈఓ వెంకట్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్ రెడ్డి

## క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్తు -మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

**కల్వకుర్తి, ఆగస్టు 21, ప్రభాతవార్త:** క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని, క్రీడాకారులు నిరంతరం సాధన చేసి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అన్నారు. ఈ నెల 24,25 తేదీల్లో మెదక్ జిల్లాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటున్న జిల్లా క్రీడాకారులకు ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని స్థానిక మహాత్మాజ్యోతిరావుపూలే గురుకుల పాఠశాల, కళాశాల మైదానంలో స్టేడియంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లా క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి పతకాల పట్టికలో జిల్లా పేరును ముందంజలో ఉంచాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడాభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని ఆయన గుర్తు చేశారు. క్రీడాకారులు నిరంతరం పట్టుదలతో సాధన చేసి ఉత్తమంగా రాణించాలన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడాకారులకు క్రీడా దుస్తులను అందించడం పట్ల అసోసియేషన్ కార్యదర్శి సోలపోగుల స్వాములు, సభ్యులు కిష్టారెడ్డి ఫౌండేషన్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో విండో చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, మాధవరెడ్డి, ఖాదర్, సురేష్, అథ్లెటిక్స్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి పసుపుల పరుశరాములు, కోశాధికారి ఎడ్మ శ్రీను, అసోసియేషన్ సభ్యులు లక్ష్మి, విజయ్ తదితరులు ఉన్నారు.


క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

## హజ్రత్ మాసూం బాబా 37వ ఉర్సు ఉత్సవాలలో పాల్గొన్న షేక్ జహంగీర్

**వనపర్తి టౌన్,ఆగస్టు 21 ప్రభాతవార్త:** హజ్రత్ మాసూం బాబా 37 ఉర్సు ఉత్సవాల్లో వనపర్తి జిల్లా వక్ఫ్ ఆస్తుల, కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు షేక్ జహంగీర్ పాల్గొన్నారు. జటప్రోలు గ్రామంలో ప్రసిద్ధిగాంచిన హజ్రత్ మాసూం బాబా 37 ఉర్సు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుండి గాక కర్నూల్ మరియు హైదరాబాద్ నుంచి భక్తులు దీపారాధన కార్యక్రమానికి తరలి వచ్చారని అన్నారు. హిందూ ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా ఆరాధించే హాజరత్ మాసూం బాబా ఉత్సవం గంగా జమున తహజీబ్ కు తెలంగాణ రాష్ట్రం నిదర్శనం అని అన్నారు. హజ్రత్ మాసూం బాబా 37 ఉర్సు ఉత్సవాల్లో దర్గా ముక్వాళి, ముస్లిం మత పెద్దలతో ప్రత్యేక ప్రార్థనలతో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అలాగే వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని హజ్రత్ మాసూం బాబా దర్గాలో ప్రార్థనలు చేశారు.


దర్గాను దర్శించుకుంటున్న షేక్ జహంగీర్

## గ్రామాభివృద్ధికి అన్ని విధాల కృషి

**వెల్దండ, ఆగస్టు 21, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని బండోనిపల్లి గ్రామ పంచాయతీకి తన శాయశక్తుల కృషి చేస్తానని సర్పంచ్ అంజయ్య అన్నారు. బండోనిపల్లి గ్రామంలో రూ.5లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఎంపీటీసీ చల్లా వెంకట్ రెడ్డిలతో కలిసి గ్రామ సర్పంచ్ అంజయ్య ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానన్నారు.


సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

## సాగునీటి రాకతో పెరిగిన వనరులు

### - రైస్ మిల్లును ప్రారంభించిన మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**ఖిల్లాఘనపూర్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మల్కిమాయన్ పల్లి గ్రామంలో ఆదివారం వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బాలాజీ రైస్ మిల్లును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాలకు సాగు నీరు రావడంతో దానికి అనుబంధంగా వనరులు పెరుగుతున్నాయని అన్నారు. గతంలో మండల పరిధిలో రెండు మిల్లు లు మాత్రమే ఉండేవని పుష్కలంగా సాగునీరు రావడంతో వరి పంట సాగు పెరగడంతో నేడు రైస్ మిల్లు కూడా మండల పరిధిలో 8వరకు పెరిగాయని అన్నారు. రైతులు పంట సాగు చేస్తూ ఆర్థిక అభివృద్ధి సాధిస్తున్నారని అన్నారు. ఎక్కడ చూసిన పచ్చని పొలాలతో ధాన్యపు రాసులు ప్రతి ఇంటి ఆవరణలో కనబడుతున్నాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సాగునీటికి అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రతి ఎకరాను కృష్ణా జలాలతో తడుపుతోందని అన్నారు. ప్రజలు ఆకాంక్షల మేరకు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నేటి పోటీ ప్రపంచంలో శ్రీ గంధం చెట్లకు ప్రాధాన్యత పెరిగిందన్నారు. రైతులు ఒకే మాధురి పంటలు కాకుండా వాణిజ్య పంటల వైపు చూస్తే రైతు ఆదాయం రెట్టింపు అవుతుందని అన్నారు. మార్కెట్లో శ్రీగంధం చెట్లకు భారీ డిమాండ్ ఉందని అన్నారు. రైతులు రాబోయే తరాలకు ఆదాయ మార్గాలు చూపాలంటే శ్రీగంధం చెట్లను పెంచవచ్చని అన్నారు. వరి ధాన్యం సేకరణ పెరగడంతో రైస్ మిల్లుల సంఖ్య పెరుగుతుందని అన్నారు. రైస్ మిల్ నిర్వాహకుడు ఎస్ వి రమేష్ ను మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ నిర్వాహకుడు రమేష్, ఎంపీపీ కృష్ణా నాయక్, జడ్పీటీసీ సామ్యా నాయక్, పిఏసిఎస్ చైర్మెన్ మురళీధర్ రెడ్డి, మండల తెరాస అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ లక్ష్మారెడ్డి, రైతు బంధు సమితి అధ్యక్షుడు వెంకటేశ్వర్ రావు, సర్పంచులు వెంకటరమణ, శేషయ్య, టీఆర్ఎస్ నాయకులు బాలీశ్వర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, బుచ్చిబాబు గౌడ్, సత్యం, వెంకటేష్, నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.



రైస్ మిల్ యజమానితో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్ రెడ్డి, రైస్ మిల్లును ప్రారంభిస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి

## పోరాట స్ఫూర్తిని ప్రజల్లో నింపేందుకు స్వతంత్ర్య భారత వజ్రోత్సవాలు

### - ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

**పాన్‌గల్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** భారత స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని ప్రజల్లో నింపేందుకు సీఎం కేసీఆర్ 15 రోజుల పాటు స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల నిర్వహణకు శ్రీకారం చుట్టడం జరిగిందని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం వజ్రోత్సవాలలో భాగంగా పాన్‌గల్ మండలంలోని కదిరెపాడు గ్రామ శివారులోని అటవీశాఖ భూముల్లో అటవీ శాఖ అధికారులతో కలిసి ఎమ్మెల్యే బీరం మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు నియోజకవర్గంలోని అన్ని మండలాలలో 15 రోజుల పాటు వజ్రోత్సవ కార్యక్రమాలను విజయవంతం అయ్యేందుకు పని చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులను అభినందించారు. అటవీశాఖ భూములను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అటవీశాఖకు సంబందించిన భూములలో బృహత్ పల్లె ప్రకృతి వనరులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్ రెడ్డి, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ కిషన్ నాయక్, స్థానిక ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.


కదిరెపాడు గ్రామ శివారులోని అటవీశాఖ భూములలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

## పేద ప్రజల అభ్యున్నతే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యం

### - చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**వెల్దండ, ఆగస్టు 21, ప్రభాతవార్త:** పేద ప్రజల అభ్యున్నతే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యమని, విద్య, వైద్యం, ఉపాధి లక్ష్యాలే ప్రధాన ఏజెండాగా పనిచేస్తానని చైర్మన్ ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. వెల్దండ మండల పరిధిలోని పల్గుతాండ దేవాలయ నిర్మాణానికి రూ.3లక్షలు, సీసీ రోడ్లకు రూ.5లక్షలు, శంకర్‌కొండ తాండ, సంద్ర లగడ్డ, గన్యబాగు తాండల్లో పలు సీసీ రోడ్లు, దేవాలయ నిర్మాణాలకు రూ.10లక్షలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుంచే ఎన్నో కష్టాలు పడి ఈ స్థాయికి వచ్చానని, నేను పడిన కష్టాలు నా నియోజకవర్గ ప్రజలు పడవద్దనే లక్ష్యంతో విద్య, వైద్యం, ఉపాధే ప్రధాన ఏజెండాలుగా ఎంచుకొని ముందుకు సాగుతున్నానన్నారు. పల్గుతాండ అభివృద్ధికి ప్రతి సంవత్సరం రూ.5లక్షల చొప్పున 5 సంవత్సరాల్లో 25లక్షలు వెచ్చించి అభివృద్ధి పరుస్తానన్నారు. అంతకు ముందు గిరిజన మహిళలు పెద్ద ఎత్తున సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డికి గిరిజన నృత్యాలతో స్వాగతం పలికి భారీ గజమాలతో సన్మానించి శాలువాలతో సన్మానించారు. ఇటీవల ఎంబీబీఎస్ పూర్తి చేసుకున్న డాక్టర్ ప్రియాంకను ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతీలాల్‌నాయక్, సర్పంచ్ బక్యనాయక్, కోమి టి, నాయకులు రమేష్‌నాయక్, ప్రవీణ్, దశరథ్, గోపాల్, నారాయణనాయక్, గోపాల్‌నాయక్, జగన్‌నాయక్, అంజ్యానాయక్, ఘాన్సీరాం, ధర్మలాల్ తదితరులు ఉన్నారు.


గిరిజన మహిళలతో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

## దక్షిణ భారతదేశ ప్రజలపై చిన్న చూపు..

### టీఆర్ఎస్ పార్టీ ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మందా జగన్నాథ్

**వెల్దండ, ఆగస్టు 21, ప్రభాతవార్త:** దేశ ప్రజలకు నరేంద్రమోడీ ప్రధాని అని, ఉత్తర భారతదేశ ప్రజలపై మమకారం చూపిస్తూ అధిక నిధులు కేటాయిస్తూ, దక్షిణ భారతదేశ ప్రజలపై చిన్న చూపు చూపించడం ప్రధానికి తగదని టీఆర్ఎస్ పార్టీ ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మందా జగన్నాథ్ అన్నారు. మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డితో మందా జగన్నాథ్ మాట్లాడుతూ దేశ ప్రజలందరు సీఎం కేసీఆర్ పాలనను హర్షిస్తుంటే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చూసి ఓర్వలేకనే సీఎం కేసీఆర్‌పై అవాకులు, చెవాకులు పేలుతున్నారని ఆయన దుయ్యబట్టారు. ఎన్నో సందార్భాల్లో కేంద్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ పాలనను మెచ్చుకున్నారని, మిషన్ భగీరథ, కాకతీయతో పాటు పలు సంక్షేమ పథకాలపై ఎన్నో ప్రశంసల జల్లు కురిపించారని, నేడు సీఎం కేసీఆర్‌ను ఎదుర్కొలేకనే ఏదో ఒకటి మాట్లాడటం కేంద్ర ప్రభుత్వానికి తగదని ఆయన మండిపడ్డారు. కరెంట్ బకాయిలు ఉన్నాయని, రాష్ట్రానికి కరెంట్ బంద్ చేస్తామని చెప్పడం, రికార్డుల ప్రకారం తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి కరెంట్ బకాయిలు లేదనే విషయం తెటతెల్లమైందన్నారు. మునుగోడులో టీఆర్ఎస్ పార్టీ అఖండ విజయం సాధిస్తుందని, రాబోవు ఎన్నికల్లో టీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని స్థానాల్లో గెలిచి మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అంతకు ముందు పార్టీ నాయకులు, కార్యకర్తలు మందా జగన్నాథ్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజ్యానాయక్, గోరటి శ్రీనివాసులు, సింగిల్‌విండో డైరెక్టర్ నాగులునాయక్, నాయకులు భీమయ్యగౌడ్, శ్రీనుగౌడ్, రూపం వెంకట్‌రెడ్డి, మైసయ్య, రాజు, చంద్రశేఖర్‌రెడ్డి, స్కైలాబ్, ఆనంద్, తారాసింగ్, శ్రీనునాయక్ తదితరులు ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న టీఆర్ఎస్ పార్టీ ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మందా జగన్నాథ్

## హరితహారంతో జిల్లాలో పచ్చదనం సత్ఫలితాలు

### - జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్, ఆగస్టు 21 ప్రభాతవార్త :** 75వ స్వాతంత్ర భారత్ వజ్రోత్సవాల సందర్భంగా ఆదివారం ప్రత్యేకంగా హరితహారం కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా సామూహిక హరితహారం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగిందని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ అన్నారు. ఆదివారం మంతటి గ్రామ శివారులోని రహదారికి ఇరువైపులా అధికారులు గ్రామ ప్రజలకు ప్రతినిధులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సామూహిక హరితహారం కార్యక్రమంలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం అయ్యారన్నారు. రాష్ట్ర విస్తీర్ణంలో 24 శాతం ఉన్న పచ్చదనాన్ని 33 శాతానికి పెంచుకునే లక్ష్యంతో హరితహారం కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో హరితహారం కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు 3.4 శాతం పచ్చదనం పెరిగిందన్నారు. రానున్న రోజుల్లో ఆకుపచ్చదనం పెరిగి ఆకుపచ్చ నాగర్‌కర్నూల్‌గా శోభిల్లనుందన్నారు. ఇప్పటివరకు జరిగిన ఏడు విడతల హరితహారం కార్యక్రమాల ద్వారా నాగర్‌కర్నూల్ జిల్లాలో సుమారు 6 కోట్లకు పైగా మొక్కలను నాటడం జరిగిందన్నారు. ఎనిమిదవ విడతలో 69 లక్షల మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని రానున్న రోజుల్లో లక్ష్యాన్ని పూర్తి చేసేలా హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా నేడు జిల్లా వ్యాప్తంగా జరిగిన హరితహారం కార్యక్రమంలో జిల్లాలో నేలంతా పులకరించే విధంగా పల్లెలు, పట్టణాలు, సామూహిక ప్రాంతాలు, ఖాళీ స్థలాలు, చెరువులు, సాగునీటి ప్రాజెక్టుల ప్రాంతాల్లో పెద్దఎత్తున మొక్కలు నాటడం జరిగిందన్నారు. మున్సిపాలిటీల్లో ఎక్కువ మొక్కలను నాటేందుకు ప్రాధాన్యతతో సామూహిక హరితహార కార్యక్రమం విజయవంతం అయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి మార్గదర్శకంలో ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తుండడంతో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శ రాష్ట్రంగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నర్సింగరావు, ఎంపిడిఓ కోటేశ్వరరావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న కలెక్టర్

***జిల్లా కలెక్టర్ వాట్సాప్ డిపి పేరుతో ఫేక్ మెసేజ్‌లు జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలి..***

జిల్లా ఉన్నతాధికారులు, కలెక్టర్ పేరుతో గత కొద్ది రోజులుగా వస్తున్న ఫేక్ మెసేజ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రొఫైల్ ఫొటోతో, సెల్ నంబర్ +2348124562622 నుంచి వాట్సాప్ ద్వారా, పలు ఆదేశాలు, సూచనలు వెలువడుతున్నాయని, వీటితో జిల్లా యంత్రాంగానికి ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.

## టీఆర్ఎస్ నాయకులు మజీద్ కుటుంబాన్ని మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**పెబ్బేర్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** పెబ్బేరు మండల తెరాస నాయకులు మజీద్ మాతృమూర్తి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మొన్న రాత్రి పరమపదించారు. విషయం తెలుసుకున్న వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదివారం మజీద్ కుటుంబాన్ని పరామర్శించి మాతృ వియోగంతో ఓదార్చి మనోధైర్యం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెరాస పెబ్బేరు టౌన్ అధ్యక్షుడు దిలీప్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణశ్రీసాయి, మార్కెట్ డైరెక్టర్ బలరాం, సందీప్ రెడ్డి, తెరాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.


మజీద్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి

## దశదినకర్మకార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆల

**దేవరకద్ర రూరల్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం ఇస్రంపల్లిలో ఆదివారం జరిగిన దశదినకర్మలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ఇస్రంపల్లి గ్రామ సర్పంచ్ శివరాజ్ తల్లి శివమ్మ గత కొన్ని రోజులుగా మృతి చెందింది. అయితే ఆమె దశదినకర్మలో ఎమ్మెల్యే ఆల పాల్గొని మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో చిన్నచింతకుంట యంపిపి హర్షవర్ధన్‌రెడ్డి,నాయకులు తుమ్మల శేఖర్‌రెడ్డి, రామకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


దేవరకద్ర మండలం ఇస్రంపల్లిలో ఎమ్మెల్యే ఆల

## మానవాళి మనుగడకు మొక్కలే జీవనాధారం

### - సర్పంచ్ కృష్ణ

**కోయిల్‌కొండ, ఆగస్టు 21 ప్రభాతవార్త :** మానవాళి మనుగడకు మొక్కలే జీవనాధారమని గ్రామసర్పంచ్ బి. కృష్ణ అన్నారు. భారత స్వాతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా ఆదివారం మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని బృహత్ పల్లె ప్రకృతివనంలో గ్రామసర్పంచ్ కృష్ణతో పాటు ఎంపిడిఓ జయరాం, ఈఓఆర్డి శ్రీదేవి, ఎపిఓ నర్సయ్యలు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. మొక్కలు విరివిగా పెంచడం వలన సమృద్ధిగా వర్షాలు కురుస్తాయన్నారు. వజ్రోత్సవ వేడుకల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ బాలయ్య పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న అధికారులు, సర్పంచ్

## చంద్రశేఖర్ నిరాహారదీక్షలో కాంగ్రెస్ నాయకులు

**దేవరకద్ర రూరల్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ మండలం దివిటిపల్లి గ్రామం ఎన్‌హెచ్ 44 సర్వీసు రోడ్డు దగ్గర రహదారి మరియు రైల్వే వంతెన కోస ం ఆదివారం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రశేఖర్ ఒక రోజు చేపట్టిన నిరాహారదీక్షలో దేవరకద్ర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి జి.మధుసూధన్‌రెడ్డి,ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌కు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.


చంద్రశేఖర్‌కు నిమ్మరసం తాగిస్తున్న కొండ ప్రశాంత్‌రెడ్డి

## వజ్రోత్సవాల ముగింపులో మొక్కలు నాటిన ఎంపిపి

**ఇటిక్యాల,ఆగస్టు 21 ప్రభాతవార్త :** భారతదేశ 75వ స్వాతంత్ర వజ్రోత్సవాల ముగింపులో భాగంగా ఆదివారం మండల పరిధిలోని షేక్‌పల్లి గ్రామం పాఠశాలలో ఎంపిపి స్నేహ శ్రీదర్‌రెడ్డి మొక్కలు నాటారు. అదేవిధంగా ఉదండాపురం గ్రామంలో సర్పంచ్ అయ్యమ్మ ఆధ్వర్యంలో రహదారి వెంట మొక్కలు నాటారు. అంతేకాక వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా హరితహారంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశాలతో మండల పరిధిలోని పలు గ్రామాలలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు మొక్కలు నాటారు.


ఉదండాపురం గ్రామంలో మొక్కలు నాటుతున్న సర్పంచ్

## భవిష్యత్తు ప్రణాళికపై సమావేశం

**వెల్దండ, ఆగస్టు 21, ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1995-96లో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం మైసిగండి మైసమ్మ సన్నిధిలో సమావేశమై పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని భవిష్యత్తు ప్రణాళికపై చర్చించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 10వ తరగతి బ్యాచ్ మిత్రులందరు ఉన్నతంగా చదివి దేశ, విదేశాల్లో స్థిర పడ్డామని, భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి, నిరుపేదల విద్యాభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. నెల రోజుల తర్వాత మరోసారి సమావేశం నిర్వహించి పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. అంతకు ముందు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. 1995-96 బ్యాచ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు కృషి

**- నాన్ టీచింగ్ ఉద్యోగుల సమస్యకు శాశ్వత పరిష్కారం**

**- వైస్ ఛాన్సలర్ నివాస సముదాయం ప్రారంభోత్సవంలో మంత్రి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 21 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ పాలిటెక్నిక్ కళాశాలలో ఇంజనీరింగ్ కళాశాల పీయులో కొత్తగాలా, జర్నలిజం కళాశాల ఏర్పాటు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అధికారులను ఆదేశించారు. రూ. 1.95 కోట్ల వ్యయంతో నిర్మించిన పాలమూరు విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ నివాస సముదాయాన్ని మంత్రి ప్రారంభించారు. విశ్వ విద్యాలయంలో కొత్త కోర్సులను ప్రవేశపెట్టేందుకు ఎప్పటికప్పుడు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు అవసరమైన వసతులన్ని సమకూరుస్తామన్నారు. నాన్ టీచింగ్ ఉద్యోగుల సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. అనంతరం వైస్ ఛాన్సలర్ నివాస సముదాయం ఆవరణలో మొక్కలు నాటారు. పియు వైస్ ఛాన్సలర్ లక్ష్మీకాంత్ రాథోడ్, రిజిస్ట్రార్ గిరిజా మంగతాయారు, అధ్యాపకులు మధుసూదన్, రాజ్‌కుమార్, ప్రిన్సిపల్ కిశోర్ పాల్గొన్నారు.


వైస్ ఛాన్సలర్ నివాస సముదాయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి

## సామూహిక వనమహోత్సవం

**కల్వకుర్తి, ఆగస్టు 21, ప్రభాతవార్త:** భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా కల్వకుర్తి పట్టణ పరిధిలోని దేవం కొండ రోడ్డులో ఆదివారం ఏర్పాటు చేసిన సామూహిక వన మహోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పాల్గొని మున్సిపల్ సిబ్బందితో కలిసి సామూహికంగా మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ వజ్రోత్సవాల్లో భాగంగా సామూహిక వన మహోత్సవ కార్యక్రమం ద్వారా మొక్కలు నాటడమనేది చాలా హర్షించదగిన విషయమన్నారు. మున్సిపల్ కార్యాలయ సిబ్బంది మొత్తం పాల్గొని మొక్కలు నాటాడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామని, వజ్రోత్సవాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, పాల్గొని దేశ భక్తిని చాటుకున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, పీఏసీఎస్ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, డైరెక్టర్ రాము, నాయకులు కిశోర్‌రెడ్డి, కమీషనర్ జాకీర్ అహ్మెద్, మేనేజర్ రాజకుమారి, శివ, శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.


మొక్కలునాటి నీరు పోస్తున్న దృశ్యం

## విశ్వం అవతార్ స్మార్ట్ విల్లాస్ భూమిపూజ పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

**గద్వాల,ఆగస్టు 21 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో విశ్వం అవతార్ స్మార్ట్ విల్లాస్ భూమిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. విశ్వం శ్రీధర్ ఎమ్మెల్యే, చైర్మన్‌లకు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే, చైర్మన్ విశ్వం అవతార్ స్మార్ట్ విల్లాస్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, ఎంపిపి విజయ్, కౌన్సిలర్ మురళి, నాగిరెడ్డి, దౌలు, తెరాస పార్టీ నాయకులు జంబు రామన్‌గౌడ్, రామకృష్ణ నాయుడు తదితరులు పాల్గొన్నారు.


బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

## కౌకుంట్లలో ఘనంగా యానగుంది మౌలాలి పీర్ల వేడుకలు

**-కందూరుకు హాజరైన మహబూబ్‌నగర్ మాజీ డిఎస్పీ కిషన్**

**దేవరకద్ర రూరల్, ఆగస్టు 21 ప్రభాతవార్త :** దేవరకద్ర మండలం కౌకుంట్లలో ఆదివారం యానగుంది మౌలాలి మొహర్రం పీర్ల వేడుకలను నిర్వహించారు. మొక్కుబడి గల భక్తులు పీర్లకు వెండి ఆభరణాలను సమర్పించుకొన్నారు. మాలీదలు చేసి ఫాతెహాలతో నైవేద్యాలు సమర్పించారు. పీర్లను వివిధ రకరకాల వెండి ఆభరణాలతో అలంకరించారు. కౌకుంట్లలో ఆదివారం యానగుంది మౌలాలి మొహర్రం పీర్ల వేడుకల సందర్భంగా జహంగీర్ ఇంటి వద్ద నిర్వహించిన కందూరుకు మహబూబ్‌నగర్ మాజీ డిఎస్పీ కిషన్ హాజరయ్యారు. యలమా పుల్లారావు, నరేశ్, నాగు, సుభాష్, బురాన్‌సాబ్, నరసింహ్మా, నాగన్న, గ్రామస్థులు పాల్గొన్నారు.



అలంకరణలో యానగుంది మౌలాలి పీరు, కౌకుంట్ల గ్రామస్థులతో డిఎస్పీ కిషన్

## ప్రొఫెసర్ కోదండరాం జిల్లా పర్యటనను విజయవంతం చేద్దాం

**కల్వకుర్తి, ఆగస్టు 21, ప్రభాతవార్త:** కృష్ణానది జలాల్లో తెలంగాణ వాటా తేల్చాలని, కృష్ణా, గోదావరి జలాలపై కేంద్ర ప్రభుత్వ పెత్తనం విరమించుకోవాలని జేఏసీ చైర్మన్ సదానందంగౌడ్ పేర్కొన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని అర్‌అండ్‌బీ అతిథి గృహంలో అచలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల సభ్యులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సదానందంగౌడ్ మాట్లాడుతూ పోతిరెడ్డిపాడు ప్రజాఎక్ట పేరుతో 203 జీవో ద్వారా ఆంధ్ర సీఎం జగన్ పట్ట పగలు జలదోపిడి చేస్తుంటే ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజా ప్రతినిధులు చోద్యం చూస్తున్నారని ఎద్దేవా చేశదారు. టీజేఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్యాంప్రసాద్ మాట్లాడుతూ కరువు, పేదరికం వలసలతో అల్లాడుతున్న పాలమూరు జిల్లా రైతాంగానికి న్యాయం చేయాల్సిన ప్రభుత్వాలు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పనులు నత్తనడకన, నల్లమట్టి అవినీతిలో మునిగిపోయారని, దీనిపై న్యాయ విచారణ చేపట్టాలని ఈ నెల 25న జిల్లాలో నిర్వహించే ప్రొఫెసర్ కోదండరాం పర్యటనను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్‌కుమార్‌రెడ్డి, సీపీఎం అంజనేయులు, సీపీఐ పరుశరాములు, టీడీపీ బ్రహ్మం, వైఎస్‌ఆర్‌టీపీ చీమర్ల అర్జున్‌రెడ్డి, బీఎస్పీ శ్రీనివాస్‌యాదవ్, అంజి, కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు శేఖర్, మల్లేష్, జగన్ తదితరులు ఉన్నారు.


అఖిల పక్షం, ప్రజా సంఘాల నాయకులు

## మొక్కలే జీవకోటికి ప్రాణాధారం

**-సామూహిక మొక్కలు నాటే కార్యక్రమంలో ఎంపిడిఓ గీతాంజలి**

**లింగాల,ఆగస్టు 21 ప్రభాతవార్త :** మొక్కలే జీవకోటి మనుగడకు ప్రాధాధారమని ఎంపిడిఓ గీతాంజలి అన్నారు. స్వాతంత్ర వజ్రోత్సవాలలో భాగంగా సామూహిక మొక్కలు నాటే కార్యక్రమాన్ని అప్పాయిపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం తెలంగాణకు వరం వంటిదని అన్నారు. దేశం సుభిక్షంగా, ప్రజలు స్వేచ్ఛగా, సుఖంగా ఉండాలని కోరుకుంటూ తమ ప్రాణాలని సైతం త్యాగం చేసిన స్వాతంత్ర సమరయోధుల ఆకాంక్షల మేర భారతదేశం సస్యశ్యామలంగా ఉండే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జీవరాశి, మానవాళి మనుగడకు మూలకారణమైన పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని విధిగా మొక్కలను నాటి వాటిని సంరక్షిస్తూ భావితరాలకు బంగారు భవిత ఇవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపిటిసి కాశినాథం, ఎపిఓ ఇమామ్, టిఎ చిన్న లింగస్వామి, మాజీ ఉపసర్పంచ్ పర్వతాలు, వార్డు సభ్యులు నరేష్, టిఆర్ఎస్ పార్టీ మండల సెక్రెటరీ మల్లయ్య, మండల మహిళా కమిటి సెక్రెటరీ బల్మూరి గౌరమ్మ, తెరాస నాయకులు శ్రీహరి, స్వామిరావు, ఆనందం పాల్గొన్నారు.


సామూహిక మొక్కలు నాటే కార్యక్రమంలో ఎంపిడిఓ

## యువత స్వయం ఉపాధితో అన్ని రంగాల్లో రాణించాలి

**- బీచుపల్లి దగ్గర స్టీల్ రేకుల తయారీ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే అబ్రహాం**

**ఇటిక్యాల,ఆగస్టు 21 ప్రభాతవార్త :** యువత అనుభవం ఉన్న రంగాలను ఎంచుకుని ముందుకు రాణించాలని అలాగే మరికొంత మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బీచుపల్లి గ్రామ సమీపంలో అయిజ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణయాదవ్ కుమారుడు రాజేష్ యాదవ్ నెలకొల్పిన జోగులాంబ స్టీల్ రేకుల తయారీ కేంద్రాన్ని మంత్రి నిరంజన్‌రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాంలు ప్రారంభించారు. అదేవిదంగా బీచుపల్లి సమీపంలో వేగ 9 హోటల్‌ను మంత్రి నిరంజన్‌రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాంలు ప్రారంభించారు. ఈ సందర్భంగా హోటల్ యజమానులు ప్రవీణ్, ప్రతాప్, తేజవర్ధన్ వారి కుటుంబ సభ్యులు మంత్రి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యేలకు బొకేతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ బండారి భాస్కర్, మాజీ జడ్పీటిసి ఖఘునాథ్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రంగారెడ్డి, అయిజ మున్సిపల్ చైర్మన్ చిన్నదేవన్న, టిఆర్ఎస్ నాయకులు, మండల పార్టీ అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, గుమ్మ గోవర్ధన్, వీరన్న, తిమ్మాపురం నారాయణనాయుడు, బొట్టు వీరన్న, డీలర్ బ్రహ్మేశ్వరనాయుడు తదితరులు పాల్గొన్నారు.


బీచుపల్లి దగ్గర జోగులాంబ స్టీల్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి


వేగ 9 హోటల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అబ్రహాం

## విద్యార్థుల చదువుల కోసం ప్రభుత్వం కృషి

**- ఎంపిపి ఎస్.హర్షవర్ధన్‌రెడ్డి**

**చిన్నచింతకుంట, ఆగస్టు 21 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు చదువుకోవడానికి సంక్షేమ వసతి ఏర్పాటు చేసి ఎంతో కృషి చేస్తుందని ఎంపిపి హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలుర వసతి గృహంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై హాస్టల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన భోజనం అందించాలని ఆయన బిసి హాస్టల్ వార్డెన్ రాములును ఆదేశించారు. హాస్టల్‌లో మౌలిక వసతుల కోసం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణసుధాకర్‌రెడ్డిల సహకారంతో రూ. 2 లక్షల ఎంపిపి నిధుల నుండి ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలతో గ్రామాలు అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుందని ఆయన తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను హాస్టల్లో చేర్పించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ హాస్టల్‌లో విద్యార్థులకు వసతితోపాటు నాణ్యమైన భోజనం, దుస్తులు, నోట్ పుస్తకాలు, దుప్పట్లు, కాస్మొటిక్ చార్జీలు, రుచికరమైన టిఫిన్ అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ హాస్టల్లో చేర్పించి వారి బంగారు భవిష్యత్తు మార్చుకోవాలని ఆయన తెలిపారు. అంతకు ముందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన నోటు పుస్తకాలను ఎంపిపి హర్షవర్ధన్‌రెడ్డి విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులకు పంపిణీ చేసే ఫిల్టర్ వాటర్‌ను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత వార్డెన్లపై ఉందని ఆయన తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో శ్రీ కురుమూర్తిస్వామి దేవస్థానం చైర్మన్ ఎస్. ప్రతాప్‌రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు మహమూద్, నాయకులు యాకోబు, ఎస్సీ హాస్టల్ వార్డెన్ తుర్యానంద్, గ్రామ పార్టీ అధ్యక్షులు పొర్ల వెంకటేష్, రియాజ్, రాకేష్, శేఖర్, హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేసిన ఎంపిపి

## ఆర్యవైశ్య గద్వాల పట్టణ సంఘం, మహిళ, యువజనసంఘం నూతన అధ్యక్షులు, కార్యవర్గం ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

**గద్వాల, ఆగస్టు 21 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం గద్వాల పట్టణం, మహిళ, యువజన సంఘం నూతన అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. వేద బ్రాహ్మణులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, నాయకులు ఎమ్మెల్యేకు, చైర్మన్‌కు స్వాగతం పలికారు. నూతన గద్వాల పట్టణం అధ్యక్షులు ఆలూరు రాముశెట్టి, మహిళ అధ్యక్షురాలు మధుమతి, కార్యదర్శి రవళి కళ్యాణి, యువజన సంఘం అధ్యక్షుడు బాణాల వెంకటరమణ దేవాలయం ఆవరణ ప్రాంగణంలో ఎమ్మెల్యే సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఆలూరు రాముశెట్టిని, మహిళా సంఘం అధ్యక్షురాలు, యువజన సంఘం అధ్యక్షుడిని ఎమ్మెల్యే శాలువాకప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే, చైర్మన్లను నూతన అధ్యక్షుడు బిలకంటి ఆలూరు రాముశెట్టి శాలువా కప్పి, మెమెంటో అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్యవైశ్య అమ్మవారి దేవాలయం ప్రతి పుణ్యక్షేత్రంలో ఉంటుంది. దేవాలయం ఆర్యవైశ్య సంఘం సభ్యులు మంచి నాయకున్ని ఎన్నుకోవడం జరిగిందని సంఘం పట్ల అమ్మవారి పట్ల భక్తి శ్రద్ధలతో ఏ కార్యక్రమం చేసినా సంకల్పంతో చేసిన నాయకుడిని సంఘం సభ్యులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకులను ఎన్నుకోవడం చాలా సంతోషమని అన్నారు. దేవాలయ అభివృద్ధి కమిటి నిర్మాణానికి ప్రభుత్వం తరపున నావంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని తెలిపారు. దైవ కార్యాలతో పాటు సమాజంలో మరికొన్ని సేవా కార్యక్రమాలు కూడా చేపట్టాలని కోరారు. అమ్మవారి ఆశీస్సులతో భవిష్యత్తులో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, కుల బంధువులు దినదినాభివృద్ధి చెందాలని, ప్రజలందరు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్ల జీవించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, ఎంపిపి విజయ్, జడ్పీటిసి పద్మ వెంకటేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్లు మురళి, నాగిరెడ్డి, దౌలు, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు బాలస్వామి, తెరాస పార్టీ నాయకులు జంబు రామన్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు, ఆర్యవైశ్యులు, సంఘం నాయకులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు

## కొత్తకోట డీసీసీబీ బ్యాంకు ఉద్యోగిపై లైంగిక వేధింపుల కేసు నమోదు

- దొడగుంటపల్లి లో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన
- 100 కు డయల్ చేయడంతో పారిపోయిన బ్యాంకు ఉద్యోగి

**పెద్దమందడి, ఆగస్టు 21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని దొడగుంటపల్లి గ్రామంలో గత 6 రోజులు క్రితం జరిగిన లైంగిక వేధింపుల సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ హరిప్రసాద్ తెలిపారు. బాదితురాలు పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివారలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన ఓ మహిళా భోజనం చేసి ఈ నెల 15వ తేదీన తన ఇంట్లో రాత్రి 11 గంటలకు తన కూతురుతో కలిసి పడుకొని ఉండగా అదే గ్రామానికి చెందిన తిప్పారి గోపాల్ రెడ్డి అనే వ్యక్తి తమ ఇంటికి వచ్చి నీతో కొంచెం పని ఉంది బయటకు రమ్మని చెప్పగా తాను అందుకు నిరాకరించడంతో గోపాల్‌రెడ్డి అనే వ్యక్తి తన చెయ్యి పట్టుకొని అసభ్యకరంగా ప్రవర్తించడంతో పాటు బలవంతం చేయబోయాడని తాను అతడి నుండి తప్పించుకొని తన కూతురుతో కలిసి ఇంట్లోని మరో గదిలోకి వెళ్లి తలుపులు వేసుకున్నామని ఆమె పోలీసులకు ఇచ్చిన ఫిర్యదులో పేర్కొంది. అందుకు నిరాకరించడం తో గోపాల్‌రెడ్డి తమ ఇంటి కిటికీలు, తలుపులు గట్టిగా బద్దలు కొట్టి ధ్వంసం చేయడం జరిగిందని ఈ దాడిలో ఒక తలుపు పూర్తిగా విరిగిపోవడం కూడా జరిగిందని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. అతని వల్ల భయంవేసి డయల్ 100 కు ఫోన్ చేయగా అక్కడి నుండి గోపాల్ రెడ్డి పారిపోయాడని ఆమె పేర్కొన్నారు. తన భర్త చనిపోవడంతో తనకు అండగా ఎవరు లేనందున వనపర్తిలో ఉంటున్న తన అన్నకు మరియు ఆమె కుమారుడికి ఫోన్ చేసి సంఘటన గురించి వివరించి వారితో కలిసి పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 20వ తేదీన ఫిర్యాదు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. మహిళా ఫిర్యాదు మేరకు ఐపీసీ 447, 354(ఎ)427, 506,504 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు. లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న గోపాల్‌రెడ్డి కొత్తకోట డీసీసీబీ బ్యాంకులో అసిస్టెంట్ మేనేజర్‌గా పని చేస్తున్నట్లు తెలిసింది.


దాడిలో ధ్వంసం అయిన బాధితురాలి ఇంటి తలుపులు

## రఘుపతిపేట వద్దు.. వంగూరులోనే ఉంటాం..

**- ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దు**

**వంగూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న రఘుపతిపేట మండలంలో ప్రస్తుతం ఉన్న వంగూరు మండలంలోని కోనాపూర్, మిట్టసదగోడు గ్రామాలతో పాటు పలు గ్రామాలను రఘుపతిపేటలో చేర్చి ఈ ప్రాంత ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని ఆయా గ్రామాల సర్పంచ్‌లు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు అధికారులను, పాలకులను మొర పెట్టుకుంటున్నారు. నూతన మండలం ఏర్పాటు కావడం ఒక ఎత్తైతే ఈ ప్రాంత ప్రజలను ఆ మండలంలో కలిపి ఇబ్బందులకు గురి చేస్తారే తప్ప ఈ ప్రాంత ప్రజలకు న్యాయం జరిగేదేమి లేదన్నారు. ఇప్పటికే పలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న గ్రామాల ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అధికారులు, పాలకులు చొరవ చూపకపోవడం ఈ ప్రాంత అభివృద్ధికి అడంకిగా మారిందని, నూతనంగా ఏర్పాటుకానున్న రఘుపతిపేట మండలంలో ఈ గ్రామాలను చేర్చినట్లైతే అభివృద్ధి మరింత కుంటు పడి ప్రజలు దీనస్థితిలోకి వెళ్లడం చోటు చేసుకుంటుందన్నారు. గ్రామాలను అభివృద్ధి పరిచి అభ్యున్నతి కోసం కృషి చేయాలని ఈ గ్రామాల సర్పంచ్‌లు, ప్రజలు కోరుతున్నారు. ఏదీ ఏమైనా వంగూరు మండలంలోనే కొనసాగుతూ ఈ ప్రాంత అభివృద్ధికి పాటు పడుతామన్నారు. రఘుపతిపేట మండలంలో చేర్చాల్సి వస్తే వంగూరు మండలంలోని రంగాపూర్ గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేసి ఆయా గ్రామాలను రంగాపూర్‌కు చేర్చాలి కానీ, రఘుపతిపేటకు చేర్చాల్సిన అవసరం లేదని, మేము నూతన మండలానికి వెళ్లమని రంగాపూర్ గ్రామ సర్పంచ్ చింత ఝాన్సీ, కోనాపూర్ సర్పంచ్‌లు పరుశరాములు తేల్చి చెప్పారు. రంగాపూర్ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయడానికి అన్ని రకాలుగా అవకాశం ఉందని, 4500కు పైగా జనాభా కలిగి ఉందని, అందులో 3వేల పైచీలుకు ఓటర్లు ఉన్నారని, వంగూరు మండల కేంద్రంతో పాటు రంగాపూర్ గ్రామం కూడా జనాభా, విస్తీర్ణంలో పెద్ద గ్రామ పంచాయతీ అని, వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని రంగాపూర్ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేసిన సరే... లేదంటే ఈ గ్రామాలను వంగూరు మండలంలోనే కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. అచ్చంపేట నియోజకవర్గంలోని వంగూరు మండలం వెనుకబడిన ప్రాంతమని, ఈ ప్రాంతంలో రవాణా సౌకర్యం లేక నానా తంటాలు పడుతున్న కూడా పట్టించుకునే నాథుడే కరువయ్యారని, ఈ పరిస్థితుల్లో నూతన మండలంగా ఏర్పాటవుతున్న రఘుపతిపేట మండలంలో మా గ్రామాలను చేర్చి మా ప్రజలను, మా గ్రామాలను ఇబ్బందులకు గురి చేయవద్దని వారు పేర్కొంటున్నారు.


రంగాపూర్ గ్రామ పంచాయతీ

## వరి కోత మిషన్‌ను ప్రారంభించిన మంత్రి

**పెబ్బేరు,ఆగస్టు 21 ప్రభాతవార్త:** పెబ్బేరు పురపాలక కేంద్రంలో వరికోత మిషన్ల షోరూం మరియు నూతన యూనివర్సల్ బావార్చి బిర్యాన్ని సెంటర్‌ను నూతన వ్యాపార కేంద్రాలను ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. మంత్రితో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణశ్రీసాయి, వైస్ చైర్మెన్ కర్రెస్వామి, పీఏసీఎస్ చైర్మెన్ కోదండరామ్ రెడ్డి, మాజీ చైర్మెన్ కమిటీ చైర్మెన్ గౌని బుచ్చారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భారతి గౌడ్, బలరాం నాయుడు, శంబు రాము, పలువురు పట్టణ, మండల తెరాస ముఖ్య నేతలు పాల్గొన్నారు.


వరికోత మిషన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐసీసీ కార్యదర్శి డా.సంపత్

**పెబ్బేరు,ఆగస్టు 21 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి దూపం సర్వేశ్ పెబ్బేరు లో నిర్మించిన నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ఆదివారం ఏఐసీసీ కార్యదర్శి అంపూర్ మాజీ ఎమ్మెల్యే డా.సంపత్ కుమార్ హాజరై సర్వేశ్ ను అభినందించారు. ఆయన వెంట పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.


గృహప్రవేశ వేడుకకు హాజరైన డా.సంపత్ కుమార్

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం


అన్నదాన కార్యక్రమంలో రైతులు

**కల్వకుర్తి, ఆగస్టు 21,ప్రభాతవార్త:** లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ రమేష్‌బాబు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఆది వారం కల్వకుర్తి పట్ట ణంలోని పశువుల సంతలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. లయ న్స్‌క్లబ్ కరుణాకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, కొండల్‌రెడ్డిల సంయుక్త ఆధ్వర్యంలో ఆమనగల్లు లయన్స్‌క్లబ్ సమక్షంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆదివారం పశువుల సంత కావడంతో ఎక్కువ మంది రైతులు క్రయ, విక్రయాలకు వస్తున్న నేపథ్యంలో పశువుల సంతలో అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న రైతులందరు జూలూరి రమేష్‌బాబుకు జన్మదిన వేడుకలు తెలిపారు.

## రఘుపతిపేటను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి

**కల్వకుర్తి, ఆగస్టు 21, ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలంలోని రఘుపతిపేట గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని బీజేపీ జిల్లా నాయకులు రాఘవేందర్‌గౌడ్, మొగిలి దుర్గప్రసాద్‌లు పేర్కొన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... నూతన మండలానికి కావాల్సిన అన్ని అర్హతలు రఘుపతిపేట గ్రామానికి ఉన్నాయని, రఘుపతిపేట గ్రామాన్ని రాష్ట్ర ప్రభుత్వం నూతన మండలంగా ఏర్పాటు చేసి గ్రామాభివృద్ధికి సహకరించాలన్నారు. గతంలో ఆర్డీఓ కార్యాలయం కోసం ఉద్యమాల నాయకుడు, మాజీ జాతీయ ఓబీసీ కమీషన్ సభ్యులు తల్లోజు ఆచారి అమరణ నిరాహర దీక్ష చేపట్టారని, అమరణ నిరాహర దీక్షకు పెద్ద ఎత్తున అన్ని వర్గాల మద్ధతు ఇవ్వడంతో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆర్డీఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేసిందన్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం చారకొండ, ఊర్కొండలను మండలాలుగా ఏర్పాటు చేసిందని, రఘుపతిపేట గ్రామాన్ని కూడా మండల కేంద్రంగా ఏర్పాటు చేసి అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు బోడ నర్సింహ్మా, జిల్లా బీసీమోర్చా ప్రధాన కార్యదర్శి రవిగౌడ్, రఘుపతిపేట బీజేపీ నాయకులు వివేక్‌చారి, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

## జీన్గరాలలో కొనసాగుతున్న విగ్రహప్రతిష్టాపన మహోత్సవాలు

**దేవరకద్ర రూరల్,ఆగస్టు 21 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం జీన్గరాలలో ఆదివారం విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు ముమ్మరంగా కొనసాగాయి. హోమం పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. మహోత్సవాలు చివరిదశకు చేరుకొన్నాయి. దేవతా మూర్తుల విగ్రహప్రతిస్థాపన మహోత్సవాలలో భాగంగా పోచమ్మదేవి, నాగదేవతలు, పోతురాజు దేవతామూర్తుల విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారు. అలాగే దేవతామూర్తు విగ్రహాల జలాధివాసం నుండి తీసి ధాన్యాధివాసం, మంగళహారతి, తీర్థప్రసాదాలు సాయత్రం 7లకు అమ్మవారి మూలమంత్ర హోమం, మంగళహారతి, తీర్థప్రసాద పూజ కార్యక్రమాలను పురోహితుల వేధమంత్రాల మద్య నిర్వహించారు. సర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి, పోచమ్మ గుడి కమిటి అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్, సభ్యులు గోవిందు, జి.భాస్కర్‌రెడ్డి, సత్యనారాయణ శెట్టిలతో పాటు గ్రామస్థులు, నిర్వహకుల అధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు జరిగాయి.


హోమం నిర్వహిస్తున్న భక్తులు